క్లుప్తంగా

ఆర్గానిక్ కెమిస్ట్రీలో డాక్టరేట్



రాజంపేట: మండలంలోని బస్వన్నపల్లి గ్రామానికి చెందిన ఏనుగు నవీన్‌రెడ్డి వరంగల్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యూనివర్సిటీలో ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకున్న సందర్భంగా స్థానికులు ఆయన్ను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు నాగర్తి చంద్రరెడ్డి, బాణాల మల్లారెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, కుంట సంతోష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, మాసారెడ్డి, బాప్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, రాజ్‌రెడ్డి, అంజిల్‌రెడ్డి పాల్గొన్నారు.

జిజ్ఞాసలో విద్యార్థుల ప్రతిభ



కామారెడ్డి అర్బన్: ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహించిన రాష్ట్రస్థాయి జిజ్ఞాస విద్యార్థుల ప్రతిభ పోటీల్లో కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచినట్లు ప్రిన్సిపాల్ కె.కిష్టయ్య తెలిపారు. ఇంగ్లిషు, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, ఫిజిక్స్, జువాలజీ, కామర్స్ ప్రాజెక్ట్‌ల్లో విద్యార్థులు పాల్గొని బహుమతులు సాధించారని వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అన్ని రకాల సహకారం అందించిన అధ్యాపకులు ఫర్హీన్ ఫాతిమా, రాణి, రాజ్‌కుమార్, మల్యూర్, రామకృష్ణ, రాజ్‌గంభీర్‌రావులను ప్రిన్సిపాల్ అభినందించారు.

కార్మికులకు ఉచిత వైద్యపరీక్షలు



నాగిరెడ్డిపేట: మండలంలోని భవన నిర్మాణ కార్మికులకు బుధవారం గోపాల్‌పేటలో కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ) హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరాన్ని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సురేందర్ కుమార్ పరిశీలించి వైద్య సేవల గురించి సీఎస్‌సీ జిల్లా మేనేజర్ శశికాంత్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్మికులందరికీ వైద్య పరీక్షలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనాథ్, హెల్త్ క్యాంప్ కో ఆర్డినేటర్ ప్రవీణ్‌నాయక్, తాపీమేస్త్రీల సంఘం మండల అధ్యక్షుడు పోచయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ



రాజంపేట: మండలంలోని ఆర్గొండ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సమ్మర్ క్యాంపులో విద్యార్థుల కోసం వివిధ క్రీడల్లో బుధవారం శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు హెచ్ఎం సాయిరెడ్డి తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులకు వాలీబాల్, చెస్ తదితర క్రీడల్లో శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, ఎస్ఎంసీ చైర్మన్ బాల్‌నర్సింలు, పీఈటీ భాస్కర్ పాల్గొన్నారు.

సదాశివనగర్: మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి ఉన్నత పాఠశాలలో బుధవారం వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో పీఈటీ నగేష్, శ్రీకాంత్ రెడ్డి, నవీన్‌రెడ్డి,నరేందర్ పాల్గొన్నారు.

ఐకేపీ కార్యాలయంలో ఆడిట్



తాడ్వాయి: మండల కేంద్రమైన తాడ్వాయి ఐకేపీ కార్యాలయంలో బుధవారం అధికారులు ఆడిట్ నిర్వహించారు. 2022-2023 ఏడాదికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీయం రవీందర్, ఆడిట్ అధికారులు ప్రశాంత్, సంగమేశ్వర్, సీసీలు గంగాధర్, సాయిబాబా, రమేష్‌గౌడ్, గంగాప్రసాద్, నర్సిములు, సాయిలు, అకౌంటెంట్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ



మాచారెడ్డి: మండలంలోని భవానిపేటలో ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు వితంతు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జీడిపల్లి నర్సింహారెడ్డి, ఏడీఎం విశాల్, ఏడీఏ అపర్ణ, సర్పంచ్ మద్దెల రాజు, ఎంపీటీసీ రాజనర్సు, ఉప సర్పంచ్ రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం



దోమకొండలో రైతును ఓదార్చుతున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్



జంగంపల్లిలో వరి పంటను పరిశీలిస్తున్న గంప గోవర్ధన్, అధికారులు

- కామారెడ్డి నియోజకవర్గంలో 15,550 ఎకరాల్లో వరి పంట నష్టం
- ఆదుకుంటామని రైతులకు భరోసా ఇచ్చిన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

దోమకొండ/భిక్కనూరు: అకాల వర్షాల వల్ల పంట దెబ్బతిన్న రైతులు అధైర్య పడొద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని కామారెడ్డి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ హామీ ఇచ్చారు. బుధవారం ఆయన దోమకొండ, ముత్యంపేటలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో 85,308 ఎకరాల్లో వరి సాగు చేయగా ఇప్పటి వరకు 15,550 ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారని తెలిపారు. అనంతరం భిక్కనూరు మండలం జంగంపల్లిలో వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సీఎం కేసీఆర్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. వర్షాలకు ఒక గుంట పంట నష్టపోయినా నివేదికలో పొందుపరచాలని అధికారులకు సూచించారు. విప్ గంప గోవర్ధన్ వెంట అదనపు కలెక్టర్ చంద్రమోహన్, దోమకొండ జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, దోమకొండ, భిక్కనూరు ఎంపీపీలు కానుగంటి శారద, గాలిరెడ్డి, డీసీసీ హిరణ్మయి, ఏడీఏ అపర్ణ, డీసీఎంఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మకమిటి చైర్మన్ నర్సింహారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ పన్యాల నాగరాజ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎకరాకు 50 వేలు నష్ట పరిహారం ఇవ్వాలి

లింగంపేట: వర్షం వల్ల దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ. 50 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని టీడీపీ ఎల్లారెడ్డి నియోజకవర్గం కో ఆర్డినేటర్ మోడేగాం మహేష్ తదితరులు కామారెడ్డి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు వినతిపత్రం అందజేశారు. లింగంపేట మండలంలో 4,600 ఎకరాల్లో నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు. టీడీపీ నాయకులు లక్ష్మినారాయణ, రాజు, రమేష్, జగ్యానాయక్, అమృతరావు, రవీందర్‌రెడ్డి, పోచయ్య, సేవ్యానాయక్, రూప్లానాయక్ పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో అధికారికి వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు



వెల్లుట్లలో వరి పంటను పరిశీలిస్తున్న నేతలు

ఎల్లారెడ్డి: అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ నేతలు కోరారు. టీడీపీ నాయకుడు మహేష్ తదితరులు మండలంలోని వెల్లుట్లపేటలో నష్టపోయిన పంటలను పరిశీలించారు.

మద్దతు ధర కోసమే కొనుగోలు కేంద్రాలు

బాన్సువాడ రూరల్: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న, ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం ఆయన హన్మాజీపేట్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మొక్కజొన్న క్వింటాల్‌కు రూ.1962 చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు. వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయించారని పేర్కొన్నారు.

సదాశివనగర్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గైని అనసూయ, జెడ్పీటీసీ కమిలి నర్సింలు సూచించారు. సదాశివనగర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధన్వాల్, వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి, విండో చైర్మన్ కమలాకర్ రావు, సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ సంగవ్వ రవీందర్ రెడ్డి, సీఈవో విఘ్నేశ్ గౌడ్ పాల్గొన్నారు.



హన్మాజీపేట్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నిజాంసాగర్: కల్లు గీత కార్మికులకు రూ.5 లక్షల ప్రమాద బీమా ప్రకటించడంతో బుధవారం నిజాంసాగర్, జుక్కల్ మండలాల్లో గౌడ సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. గౌడ సంఘం నాయకులు సాయాగౌడ్, బానుగౌడ్, రామాగౌడ్, మైత్రీ సాయాగౌడ్, వికాస్‌గౌడ్, బాబాగౌడ్ పాల్గొన్నారు.

పిట్లం: మండల కేంద్రమైన పిట్లంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం స్వీట్లు పంచారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నర్సాగౌడ్, విజయ్ పాల్గొన్నారు.

బాన్సువాడ: పారిశుధ్య కార్మికులకు సీఎం కేసీఆర్ రూ. వెయ్యి జీతం పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో బాన్సువాడలో కార్మికులు సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి చిత్ర పటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో కార్మికులు రాజు, శివరాజులు, సాయిలు పాల్గొన్నారు.



మహమ్మద్‌నగర్‌లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న గౌడ సంఘం నాయకులు

ప్రజలకు అందుబాటులో ఉండాలి



నస్రుల్లాబాద్(బీర్కూర్): ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వెంకటేష్ ధోత్రె సూచించారు. బీర్కూర్‌లో డివిజన్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ సమస్య, భగీరథ లీకేజీలపై దృష్టి సారించాలని సూచించారు. ఎంపీపీ రఘు, ట్రైనీ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, తహసీల్దార్ రాజు, ఎంపీడీవో భాను ప్రసాద్ పాల్గొన్నారు.

విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

దోమకొండ: విధుల్లో అప్రమత్తంగా ఉండాలని టెక్నికల్ డీఈ వెంకట రంగయ్య విద్యుత్ సిబ్బందికి సూచించారు. స్థానిక సబ్‌స్టేషన్‌లో దోమకొండ, రాజంపేట, బీబీపేట, భిక్కనూరు విద్యుత్ సిబ్బందికి అవగాహన కల్పించారు. వారోత్సవాల సందర్భంగా విద్యుత్ భద్రత, పొదుపు తదితర విషయాలపై వివరించారు. ఏడీఈ కిరణ్‌చైతన్య, ఏఈ ప్రదీప్‌కుమార్, రిటైర్డ్ ఏఈ పున్న లక్ష్మణ్ పాల్గొన్నారు.



ఘనంగా రాజగోపుర కలశ ప్రతిష్ఠాపన



మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం వేద పండితులు ఐదంతస్తుల రాజ గోపుర కలశ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మినుకూరి రామ్‌రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర రెడ్డి, ఈవో ప్రభు రామ్ చంద్రం పాల్గొన్నారు.

గంగమ్మ విగ్రహం..



నిజాంసాగర్: మండలంలోని నర్వ గ్రామంలో గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన హోమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విగ్రహదాత బిక్షపతి, సర్పంచ్ గొర్గంటి సంగమణిరాములు, బెస్త సంఘం నాయకులు పెద్ద అంజయ్య, పెద్ద విఠల్, చిన్న అంజయ్య, బాలయ్య, కిష్టయ్య, సాయిలు, రమేష్, సంతు, ఉపేందర్, గంగారాం పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ముగిసిన ఉత్సవాలు



నాగిరెడ్డిపేట: మండలంలోని గోలిలింగాల మంజీర నదీతీరాన నిర్మించిన శివాలయంలో మూడు రోజులుగా చేపట్టిన విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం ముగిశాయి. ఉత్సవాలల్లో తొగిట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి భక్తులకు ప్రవచనాలను బోధించారు. విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మురళి, మాల్తుమ్మెద సొసైటీ చైర్మన్ నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, సిద్దయ్య పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయం ప్రారంభం



లింగంపేట: మండలంలోని బాయంపల్లిలో నిర్మించిన హనుమాన్ ఆలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఆలయంలో పీసీసీ ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం అభివృద్ధి కోసం రూ. 10 వేలు విరాళం అందజేశారు.

ముగిసిన సప్తాహం



పెద్దకొడప్‌గల్: మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో బుధవారం అఖండ హరినామ సప్తాహం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా భక్తులు ఊరేగింపు నిర్వహించారు.

రెగ్యులర్ చేసేవరకు సమ్మె కొనసాగిస్తాం



ఎల్లారెడ్డిలో కార్యదర్శులకు మద్దతుగా దీక్షలో కూర్చొన్న పీసీసీ కార్యదర్శి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి



కామారెడ్డి ఎంపీడీవో కార్యాలయం వద్ద..

సాక్షి, నెట్‌వర్క్: ఉద్యోగాలను రెగ్యులర్ చేసే వరకు సమ్మె కొనసాగిస్తామని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వెల్లడించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వారు ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. నిరసన దీక్షకు ఎల్లారెడ్డిలో పీసీసీ కార్యదర్శి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి, పలుచోట్ల గ్రామ పంచాయతీ కార్మికులు, ఇతర సిబ్బంది మద్దతు ప్రకటించారు.



సదాశివనగర్‌లో..



నాగిరెడ్డిపేటలో..

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



ఎల్లారెడ్డిలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి: రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పలువురి లబ్ధిదారులకు ఎమ్మెల్యే కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు నారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జలందర్‌రెడ్డి, ఆదిమూలం సతీష్ పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం, వర్షం వచ్చినప్పుడు రైతులు స్టాటర్ బాక్సుల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యుత్ శాఖ ముద్రించి వాల్ పోస్టర్లను డీఈ గణేష్, ఏఈ సత్యనారాయణతో కలిసి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆవిష్కరించారు. అనంతరం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యేని కలిసి ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరారు.

యాజమాన్యానికి తొత్తులుగా వ్యవహరించొద్దు



భిక్కనూరు: మండలంలోని ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న వాయువు కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురౌతున్నారని ఆరోపిస్తూ కాచాపూర్‌లో చేపట్టిన నిరసన దీక్షకు బుధవారం పద్మశాలి సంఘం ప్రతినిధులు మద్దతు తెలిపారు. కొందరు ప్రజా ప్రతినిధులు ఫ్యాక్టరీ యాజమాన్యానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని నినాదాలు చేశారు. దీక్షలో పద్మశాల సంఘం ప్రతినిధులు ఎల్లారపు ముత్తయ్య, ఎల్లారపు తుకారాం, సింగం నారాయణ, ఎల్లారపు క్రిష్ణ, శ్రీరామ్ మనోహర్, సింగం శ్రీనివాస్, శ్రీరామ్ లక్ష్మినారాయణ, ఎల్లారపు సిద్ధరాములు పాల్గొన్నారు.

నిలువు దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్లు



రుద్రూర్: రైతుల నిస్సహాయతను ఆసరా చేసుకుని రైస్ మిల్లర్లు తరుగు పేరిట దోపిడీ చేస్తున్నారని బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాసుల బాలరాజ్ ఆరోపించారు. కోటగిరి మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు బస్తాకు కిలో చొప్పున తరుగు పేరిట ఇచ్చినప్పటికీ, రైస్ మిల్లర్లు మళ్లీ తరుగు తీయడమేమిటని ప్రశ్నించారు. తరుగు పేరిట మోసం చేస్తున్న రైస్ మిల్లర్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతలు గంగాధర్ దేశాయ్, షాహిద్, ఎంపీటీసీ కొట్టం మనోహర్, మాజీ జెడ్పీటీసీ పుప్పల శంకర్ పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

భిక్కనూరు: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనలో కామారెడ్డి నియోజకవర్గం ముందంజలో ఉందని ఎంపీపీ గాలిరెడ్డి, సర్పంచ్ తున్కి వేణు, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం రూ. 1.67 కోట్లతో భిక్కనూరు, అంతంపల్లి గ్రామాల మధ్య బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. నిధుల మంజూరుకు ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కృషి చేశారని పేర్కొన్నారు. విండో చైర్మన్‌లు వెంకట్‌రెడ్డి, గంగళ్ల భూమయ్య ఉప సర్పంచ్ బోడ నరేషు, నాయకులు పాల రాంచంద్రం అలకొండ గంగారెడ్డి, సంజీవరెడ్డి, నాగభూషణంగౌడ్ పాల్గొన్నారు.



సంక్షిప్తం

నేడు కామారెడ్డిలో మెగా రక్తదాన శిబిరం

కామారెడ్డి అర్బన్: తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం గురువారం కర్షక్ బీఎడ్ కళాశాలలో మెగా శిబిరం నిర్వహిస్తున్నట్లు ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ బాలు తెలిపారు.

వేసవి సెలవులు ఇవ్వాలి

కామారెడ్డి అర్బన్: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలకు వేసవి సెలవులు ఇవ్వాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌సి.ప్రభాకర్, బి.దేవులా డిమాండ్ చేశారు.

సదరం సర్టిఫికెట్ల కోసం టోకెన్లు జారీ

గాంధారి: దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ల కోసం 6, 20 తేదీల్లో మీ సేవా కేంద్రాల్లో టోకెన్లు జారీ చేస్తారని ఎంపీడీవో సతీష్ తెలిపారు.

రెడ్డి సంఘం కార్యవర్గం ఎన్నిక

సదాశివనగర్: ధర్మారావ్‌పేట్ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా ఏనుగు సంజీవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఒంటరి నాగరాజు రెడ్డి, కార్యదర్శిగా మామిడి అనిల్ రెడ్డి, కోశాధికారిగా సామల సందీప్‌రెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

దోమకొండ: మండలంలోని అంబారిపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు సగ్గిడి మైసయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పరామర్శించి రూ.25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

బోరు మోటారు ప్రారంభం

సదాశివనగర్: మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డిలోని ఎస్సీ కాలనీలో జెడ్పీటీసీ నర్సింలు, ఎంపీపీ అనసూయ, సర్పంచ్ జానకి బోరు మోటారును ప్రారంభించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సదాశివనగర్: మండలంలోని అమర్లబండ, దగ్గి గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, నాయకులు గడీల భాస్కర్ పాల్గొన్నారు.

మౌలిక వసతులపై సర్వే

కామారెడ్డి రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ అవార్డుల్లో భాగంగా కోటాల్‌పల్లిలో ఎంపీవో మలహరి మౌలిక వసతులపై సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జోనకంటి మంజుల తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట: ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటించాలని ఎంపీడీవో రఘు, ఎంపీవో శ్రీనివాస్ సూచించారు. బెజగంచెరువు తండాలో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే నిర్వహించారు. కంపోస్ట్ షెడ్డు, వైకుంఠధామాన్ని పరిశీలించారు. సర్పంచ్ మంగ్లీ, ఉపసర్పంచ్ గోప్యా, ఎస్ఎస్‌జీ కమిటీ సభ్యులు సత్యనారాయణ, పంచాయతి కార్యదర్శి అనిత పాల్గొన్నారు.

ఆదాయంపై దృష్టి సారించాలి

నస్రుల్లాబాద్(బీర్కూర్): ఐకేపీ సిబ్బంది బ్యాంకు లింకేజీని సద్వినియోగం చేసుకొని ఆదాయ అభివృద్ధి సాధించాలని డీఆర్‌డీవో సాయన్న సూచించారు. బుధవారం బీర్కూర్ బుధవారం ఐకేపీ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఆక్వా, స్త్రీనిధి తదితర వాటిపై సభ్యులు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఎం రమేష్ బాబు, ఏపీఎం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

గాంధారి: మండలంలోని గండివేట్‌లో ఎమ్మెల్యే సురేందర్ కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.